DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 12-04-2026

## ఐదు పంచాయతీల కోసం 'సమరభేరి'



- రేపు భద్రాచలంలో భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా ఎంపీ రేణుకా చౌదరి
- తెలంగాణలో విలీనం చేయడమే లక్ష్యం: పసుపులేటి వీరబాబు

02





# చరిత్రకు మర్మం! ఈ అద్భుత రాతిగుహలు...

- సూరగొండయ్య గుట్టలో అంతుబట్టని నిర్మాణం
- 1985లో కనుగొన్నారు...
- 1998లో వెలుగులోకి!

ఆదిమానవుల ఆనవాళ్లా? లేక వేరే నాగరికతా?
గుహల్లో కనిపించిన మానవ అస్థిపంజరం!
పరిశోధనకు ఢిల్లీకి పంపిన నమూనాలు
శాస్త్రవేత్తలకూ సవాల్‌గా మారిన గుహలు
దేశ విదేశాల నుంచి పరిశోధకుల సందర్శన
రోడ్లు లేక పర్యాటకులకు ఇబ్బందులు
అటవీశాఖ వాహనాలే ఏకైక మార్గం
మంత్రుల హామీలు...అమలులో ఎప్పుడు?
ములుగు అడవుల్లో దాగిన చరిత్ర

08





## పూలే ఆశయ సాధనకు కృషి

06



## గిరిజన మహిళా సాధికారతకు 'భద్రగిరి మార్ట్' ఆదర్శం

- ఢిల్లీ డైరెక్టర్ వమాలి దికాకు
- ఉత్పత్తుల అందజేత; పీఓ రాహుల్ పై ప్రశంసల జల్లు

02

## పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు షాక్...



05



# గిరిజన మహిళా సాధికారతకు 'భద్రగిరి మార్ట్' ఆదర్శం

- **ఢిల్లీ డైరెక్టర్ వమాలి దికాకు**
- **ఉత్పత్తుల అందజేత; పీఓ రాహుల్ పై ప్రశంసల జల్లు**

**భద్రాచలం, ఏప్రిల్ 11 (డిడి9 వార్త)**

ఆదివాసీ గిరిజన మహిళలు, రైతులకు ఆర్థికంగా చేయూత నివ్వడానికి భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'భద్ర గిరి మార్ట్' దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. శనివారం హైద రాబాద్‌లోని డీఎస్ఎస్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారుల తో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షా ప్‌లో భద్రగిరి మార్ట్ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ఘనంగా సన్మానం – ఉత్పత్తుల ప్రదర్శన**

ఈ సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్ట ర్ వమాలి దికాను ఐటీడీఏ ఏపీఓ (జనరల్) డేవిడ్ రాజ్ ఘనంగా సన్మానించారు. అనంతరం భద్ర గిరి మార్ట్ ద్వారా విక్రయిస్తున్న సేంద్రియ, పౌష్టికాహార వస్తువుల ను ఆమెకు అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సుమారు 70 స్వయం సహాయక సంఘాల (SHG) మహిళలు, గిరిజన రైతులు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, వివిధ రకాల పచ్చ ళ్లు, తృణధాన్యాలు మరియు జిసిసి (GCC) సేకరించిన అటవీ ఉత్ప త్తుల గురించి ఆమెకు వివరించారు.

**పీఓ రాహుల్ కృషిపై ప్రశంసలు**

భద్రగిరి మార్ట్ పనితీరును పరిశీలించిన డైరెక్టర్ వమాలి దికా మాట్లాడుతూ.. అటవీ ప్రాం తాల్లోని మహిళలు, రైతులు తమ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ లేక దళారుల చేతిలో మోసపోకుం డా ఉండేందుకు ఐటీడీఏ పీఓ బి. రాహుల్ తీసుకున్న చొరవ అభి నందనీయమని కొనియాడారు. "నిరుపేద గిరిజన కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడా నికి ఇలాంటి వేదికలు ఎంతో అవసరం. తెలుగు రాష్ట్రాల్లోని మిగిలిన 14 ఐటీడీఏలలో కూడా భద్రగిరి మార్ట్ తరహాలోనే కేంద్రా లను ఏర్పాటు చేసి గిరిజన ఉత్ప త్తులకు ప్రోత్సాహం అందించాలి" అని ఆమె సూచించారు.

**వర్క్‌షాప్‌లో సంక్షేమ పథకాలపై చర్చ**

గిరిజన సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు చేరవేయడంపై జరిగిన ఈ వర్క్‌షాప్‌లో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టి.సి.ఆర్.టి.ఎన్. టి డైరెక్టర్ సమజ్వాల, ములుగు ఐటీడీఏ పీఓ దివాకర్, ఉమ్మడి రాష్ట్రాల ఐటీడీఏ అధికారులు, డీటీ డీఓలు పాల్గొన్నారు. భద్రగిరి మార్ట్ మేనేజ్‌మెంట్ విధానంపై రూపొం దించిన బుక్‌లెట్‌ను ఈ సందర్భం గా అధికారులు విడుదల చేశారు.



### వాగులో గుర్తుతెలియని
# అస్థిపంజరం లభ్యం..

- **ఆ అస్థిపంజరం బొగ్గుల శ్రీనుదేనా..??**



**ఏప్రిల్ 11 డిడి 9 వార్త వెంకటాపు- రం.**

వెంకటాపురం మండల కేంద్రం శివారు కంకల వాగులో గుర్తుతెలి యని మానవ అస్థిపంజరం లభ్య మయింది. వేసవికాలం కావడంతో వాగులో నీరు ఇంకిపోవడంతో బురదలో బయటపడ్డ అస్థిపంజరం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గత వర్షాకాలం లో వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్న సమయంలో వంతెన పై నుంచి ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు పడిపోయిన ట్లు అప్పట్లో మత్స్యకారులు తెలిపిన విషయం తెలిసిందే. అదే రోజు వెంకటాపురం స్థానికుడు బొగ్గులు శ్రీను అనే వ్యక్తి కనపడుట లేదు అని వెంకటాపురం పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదయింది. అప్ప ట్లో పడవలతో గాలింపు చర్యలు చేపట్టిన ఎటువంటి ఆచూకీ లభిం చలేదు. అయితే తాజాగా లభమైన అస్థిపంజరం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడంతో కుటుంబ సభ్యులు కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఏర్ప డింది. ఘటనా స్థలంలో లభ్యమైన దుస్తులు ఆధారంగా గుర్తింపు ప్రయ త్నాలు కొనసాగుతున్నాయి. మృత దేహంపై స్పష్టత కోసం డిఎన్ఏ పరీ క్షలు నిర్వహించి నిర్ధారణ చేస్తామని పోలీసులు తెలిపారు. వర్షాకాలంలో కొట్టుకు వచ్చిన మృతదేహమా? లేక స్థానికంగా మిస్ అయిన వ్యక్తి దా అని తేలాల్సి ఉంది.

### ఐదు పంచాయతీల
# కోసం 'సమరభేరి'



- **రేపు భద్రాచలంలో భారీ బహిరంగ సభ**
- **ముఖ్య అతిథిగా ఎంపీ రేణుకా చౌదరి**
- **తెలంగాణలో విలీనం చేయడమే లక్ష్యం: పసుపులేటి వీరబాబు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 11 (డిడి9 వార్త)**

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం భద్రాచలం వేదికగా భారీ 'సమరభేరి' సభ నిర్వహించనున్నారు. ఈ పోరాట సభకు ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హాజ రుకానున్నారు. ఈ మేరకు భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు.

**తీరని అసంతృప్తి.. హోరెత్తనున్న ఉద్యమం**

విభజన చట్టం ప్రకారం ఐదు పంచాయతీలను ఏపీలో కలపడం పై స్థానిక ప్రజలు దశాబ్ద కాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తమను తిరిగి తెలంగాణలో కల పాలన్న డిమాండ్‌తో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రజల ఆకాంక్షను చాటిచెప్పేందుకు, ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఈ భారీ సభను ఏర్పాటు చేశారు.

**కీలక ప్రకటన వెలువడే ఛాన్స్!**

ఈ సభలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై రేణుకా చౌదరి కీలక దిశానిర్దేశం చేయనున్నారని సమాచారం. ఐదు పంచాయతీల విలీనం అంశం రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించు కోవడంతో, ఈ సభపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సమరభేరికి ప్రజలు, ప్రజా సంఘాల ప్రతినిధు లు, రాజకీయ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవం తం చేయాలని వీరబాబు పిలుపు నిచ్చారు.

# జిఎం కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

- ఘనంగా నిర్వహించిన ఆర్ జి 1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్.




**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 12:**

ఈ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా ఆర్జీ.1 ఏరియా జియం కార్యలయ సమావేశాహాలు నందు మహాత్మ జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 ఏరియా ఇంచార్జి జి.యం కె.చంద్రశేఖర్ హాజరై కేక్ కట్ చేసి, మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు మరియు పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఆలాగే బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అద్వర్యంలో ఆర్జీ.1 ఏరియాలోని అన్ని జిడికె,1&3 2&2ఎ, 11 ఇంక్లైన్ గనులు ఓసి5 మరియు అన్ని డిపార్ట్ మెంట్ లలో మహాత్మా జ్యోతీబా పూలె జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించడము జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతీబా పూలే గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే చేసిన కృషిని స్పూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులు ఐఖ్యంగా ఉండాలని తెలిపారు. జ్యోతీబా పూలే చేసిన సామాజిక సేవకు గుర్తుగా ప్రజలు ఈయనను 'మహాత్మా' అని పిలుచుకుంటారని అప్పట్లో అణగారిన వర్గాలకు, మహిళలకు చదువు అందేది కాదు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మారు. 1848లో పుణేలో బాలికల కోసం భారతదేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించారు. తన భార్య సావిత్రీబాయిని చదివించి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. జ్యోతిభా పూలే కేవలం మాటలకే పరిమితం కాకుండా, సమాజంలో అంటరానితనం తొలగించడానికి తన ఇంట్లోని మంచి నీళ్ల ట్యాంకును కూడా అందరికీ అందుబాటులోకి తెచ్చారని మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులకు జ్యోతిభా పూలే ఒక గొప్ప ప్రేరణ. తను 1890, నవంబర్ 28న ఆయన మరణించినా, ఆయన ఆశయాలు నేటికీ ఎంతో మందికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ.1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్, విశిష్ట అతిథిగా ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మద్దిఎల్లయ్య, బిసి & ఓబిసి సెక్రటరి బత్తుల పోషం, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు దేవులపల్లి రాజేందర్, పెంచాలా తిరుపతి, దీటి చంద్రమౌళి, అధికారుల సంఘం ప్రతినిధి కోలా మల్లేష్, డివై.పియం నాగుల వేణు, జియం ఆఫీస్ ఎఐటియుసి ప్రతినిధి ఇజ్జగిరి రాజు, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, పిఓఏ పూట్ల దేవాచారి మరియు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.





# స్మార్ట్‌ఫోన్‌లతో అంగన్వాడి సేవలు మరింత వేగవంతం

**పాలకుర్తి ఏప్రిల్ 11 (డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం పోషణ విద్యలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంగన్వాడి టీచర్లు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ప్రధాన వంతెనలని పేర్కొన్నారు. వారికి సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించగలరని చెప్పారు స్మార్ట్ ఫోన్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల వివరాలను సమయానుకూలంగా నమోదు చేయడం పోషణ, ఆరోగ్య సంబంధిత సేవలను పర్యవేక్షించడం సులభమవుతుందని ఆమె వివరించారు ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడి సేవలు మరింత పారదర్శకంగా వేగవంతంగా అమలు అవుతాయని తెలిపారు అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ ఫోన్లు తమ పనిని సులభతరం చేస్తాయని సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు ఉపయోగపడతాయని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అంగన్వాడి సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు ఎమ్మెల్యే అందరికీ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా అంగన్వాడి వ్యవస్థ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

# వెంకటాపురం మండలంలో బాలికల HPV టీకా కార్యక్రమం..

**ఏప్రిల్ 11 డిడి9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మండలం సెక్టార్ వన్ రంగరాజపురం పరిధిలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెచ్. పి. వి ,(హ్యూమన్ పేపీలోమా వైరస్) వ్యాక్సిన్ టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని వెంకటాపురం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శివాజీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బాలికల తల్లిదండ్రులకు హెచ్పివి టీకా ప్రాముఖ్యతను దాని ప్రయోజనాలను వివరించి టీకా ద్వారా బాలికలలో గర్భాశయ క్యాన్సర్ వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అవగాహన కల్పించారు. 14,15 సంవత్సరాల వయసులోని బాలికలకు పిహెచ్సి వెంకటాపురంలో టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఇప్పటికే కేజీబీవీ విద్యార్థులలో 9 మంది టీకా తీసుకున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో వెంకటాపురం పీహెచ్సీ వైద్యాధికారి శివాజీ, హెడ్ నర్స్ శాంతకుమారి, ఫార్మాసిస్టర్ మీనా, హెచ్. ఈ.ఓ కోటిరెడ్డి, ఏఎన్ఎం భారతమ్మ, రోజా, రాణి, సుశీల ఆశా



కార్యకర్తలు పాల్గొన్నారు. హెచ్ పి వి టీకా కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్య సంరక్షణకు కీలకంగా నిలిచే ఈ అవగాహన మరియు రక్షణ ప్రయత్నాలు గ్రామాలలోకి చేరడం ప్రారంభమవుతాయి.

# మహనీయుల అడుగుజాడల్లో యువత పయనించాలి: టిడిపి

- ఖనిలో ఘనంగా పూలే జయంతి వేడుకలు.



**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 12:**

రామగుండం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ లోని టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే 1827లో జన్మించటం జరిగిందన్నారు. వారు అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు 20 సంవత్సరాల వయసులోనే సేవలందించినటువంటి గొప్ప నాయకుడు అన్నారు. ఇప్పటికి 199 సంవత్సరాలు పూర్తి చేసుకుని 200 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వారి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనాడు అంటరానితనం నిర్మూలించి ఎస్సీ ఎస్టీ బీసీ లందరికి చదువు నేర్పినటువంటి గొప్ప నాయకుడు జ్యోతిరావు పూలే అన్నారు. అదేవిధంగా డాక్టర్ బాబా అంబేద్కర్ కి గురువుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే వారి అడుగు జాడల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నడవటం ఎంతో గొప్ప విషయమని, వారి అడుగుజాడల్లో మనం అందరం ముందుకు నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు, బేక్కం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి, నా రెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి, రామగిరి రాజేశ్వరి కార్పొరేషన్ ఎస్సీ సెల్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# పూలే సిద్ధాంతాలే సమాజ పురోగతికి మార్గదర్శకం

- విద్య సమానత్వానికి ప్రతీక జ్యోతిరావు పూలే... ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నివాళులు

**పాలకుర్తి ఏప్రిల్ 11(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహనీయుడు జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారు పాల్గొని జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ మహనీయుడు జ్యోతిరావు పూలే గారి ఆశయాలు సమానత్వం సామాజిక న్యాయం విద్యాభివృద్ధి అనే మూల సూత్రాలపై ఆధారపడి ఉన్నాయి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి నేటికీ ఆదర్శంగా నిలుస్తోంది ప్రతి మనిషికి సమాన హక్కులు అందరికీ విద్య అందాలనే పూలే సంకల్పం సమాజాన్ని ముందుకు నడిపే మార్గదర్శకంగా నిలిచింది కుల వివక్ష అసమానతలను నిర్మూలించి సమానత్వ సమాజాన్ని నిర్మించాలనే ఆయన భావజాలం నేటి తరానికి దిక్సూచిగా ఉంది పూలే చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో మార్పు తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి దిశగా పయనిస్తుంది ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిరావు పూలే గారికి నివాళులు అర్పించారు

## రేణుక చౌదరి పర్యటనను విజయవంతం చేయాలి : గురిజాల గోపి



**మణుగూరు,ఏప్రిల్ 11 (డిడి9 వార్త)**

మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ఈ నెల 13న భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు గురిజాల గోపి పిలుపునిచ్చారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఈ పర్యటనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై బలమైన స్వరం వినిపించేందుకు, ప్రాంతీయ అభివృద్ధి అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పర్యటన ముఖ్యమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన ఐదు గ్రామ పంచాయితీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలనే డిమాండ్‌కు ఈ పర్యటన వేదిక కానుందని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ నేతగా గుర్తింపు పొందిన రేణుక చౌదరి గారు, స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని గోపి కొనియాడారు. అలాగే, ఎంపీ బలరాం నాయక్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత బలమైన దిశగా చర్యలు చేపట్టబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో, భద్రాచలం, మణుగూరు పర్యటనను చారిత్రాత్మకంగా నిలిపేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో ముందుకు రావాలని, భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురిజాల గోపి పిలుపునిచ్చారు.



## మైనర్లకు వాహనాలు ఇస్తే
# కేసులు తప్పవు

- **ఎస్సై పవన్ కుమార్**

**మహాదేవపూర్ ఏప్రిల్ 11 ( డిడి 9 వార్త )**

వాహనాల యజమానులు తమ వాహనాలను మైనర్లకు ఇస్తే వాహన యజమానులపై కేసులు తప్పవని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, ఇన్సూరెన్స్, ఫిట్ నెస్, డ్రైవింగ్ లైసెన్స్, తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వారికి ఫైన్ విధించారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల యజమానులకు పలు సూచనలు చేశారు.. ఈ తనిఖీల్లో సివిల్, స్పెషల్ పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..

**ఏప్రిల్ 11 డిడి 9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే చదువు లేని వారు వివేకం కోల్పోతారు. వివేకం లేనివారు పురోగతిని కోల్పోతారు. వైతాళికుడు. సామాజిక విప్లవకారుడు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి. భారతదేశంలోని 90 శాతం ఉన్న మహిళలకు బహుజనులకు ఆధునిక విద్య లేకపోవడమే అన్న సత్యాన్ని తొలిసారి గుర్తించిన మహాత్మా పూలే తన భార్య సావిత్రిబాయి పూలేని 1848. సంవత్సరం జనవరి 1.న తొలిసారిగా బాల బాలికలకు ముఖ్యముగా దళిత బాలికల బహుజనుల కోసం పాఠశాల ప్రారంభించి తొలి ఉపాధ్యాయునిరాలుగా సావిత్రిబాయి పూలే బాలికల విద్యకు ఆరంభం పలికారు. మహారాష్ట్రలో బాలికల విద్యను వ్యతిరేకించే మూఢ బ్రాహ్మణ వాదుల మధ్యన ఎవరు చేయలేని ఒక సాహస కార్యాన్ని ఈ దంపతులు నాంది పలికారు.సావిత్రిబాయి పూలే. ఆ రోజుల్లో ఆమె పాఠశాలకు వెళ్లే సమయంలోను తిరిగి వచ్చే సమయంలోను ఆమెపై పేడ నీళ్లు చల్లి సాంప్రదాయ బ్రాహ్మణ వాదులు అక్కసు తీర్చుకునేవారు. చివరకు సాంప్రదాయవాదుల ఒత్తిడికి లొంగిన మహాత్మ జ్యోతిరావు పూలే తండ్రి ఆ భార్య భర్తల ఇద్దరినీ ఇంటి నుండి గెంటి వేశాడు. అయినా ఆ దంపతుల దీక్ష సడల్లేదు సాహసోపేతంగా నడిపించారు. ఇంత గొప్ప మహనీయుల త్యాగాలను. మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. యాసం మహేష్ మాదిగ. కోకిల మల్లికార్జున్ మాదిగ. కనుక ముత్తయ్య మాదిగ. కొడారి సత్యం మాదిగ. గుగ్గిళ్ళ కళ్యాణ్ మాదిగ. చెన్నం సత్యం మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం జిల్లా,రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- **అఖిలభారత కిసాన్ సభ(Aiks) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన రైతు సంఘం సీనియర్ నాయకులు యలమంచి శ్రీనుబాబు**



**ఏప్రిల్ 11 డీడీ 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం లో Aiks సంఘం జెండాను రైతు సంఘం సీనియర్ నాయకులు ఎలమంచి శ్రీనుబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీ కృష్ణ మాట్లాడుతూ ఈనెల 17న పెద్దమ్మ తల్లి గుడి దగ్గర జరిగే జిల్లా మహాసభను అలాగే ఈనెల 23, 24,25 తేదీలలో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఏప్రిల్ 11 తేదీ 1936వ సంవత్సరంలో లక్నో నగరంలో బీహార్ కు చెందిన రైతాంగ నాయకుడు స్వామి సహజానంద అధ్యక్షుడుగా ఆచార్య ఎన్. జి.రంగా కార్యదర్శిగా aiks ఏర్పడిందని అన్నారు. ఆనాడు దేశ స్వతంత్రం కోసం మరియు జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ఏర్పడిన సభ దున్నేవాడికే భూమి అనే నినాదంతో అనేక పోరాటాలు చేసిందని అన్నారు. తెలంగాణలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, కేరళలోని వైలార్ పోరాటం, బెంగాల్ రైతాంగ పోరాటం ,మహారాష్ట్రలో వర్లీ ఆదివాసుల పోరాటం ఇలాంటి పోరాటం నడిపిన చరిత్ర కిసాన్ సభకు ఉందని అన్నారు. అలాంటి కిసాన్ సభ దేశవ్యాప్తంగా కోటిన్నర సభ్యత్వం కలిగి ఉందని అన్నారు. ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశ వ్యవసాయాన్ని అమెరికా బ్రిటన్ దేశాలకు అప్పజెప్పే పని చేస్తూ భారత రైతాంగం యొక్క నడ్డి విరుస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కిసాన్ సభ పోరాడుతుందని చెప్పారు. తెలంగాణలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని ఈ 90 ఏళ్ల స్ఫూర్తితో రైతాంగం ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలపై రైతులను కూడగడుతూ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, దుమ్ముగూడెం సర్పంచ్ పెద్ది లక్ష్మి, మర్మం చంద్రయ్య, బైరెడ్డి సతీష్, కర్రీ రవీంద్ర, వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించడమే
# ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ ఏప్రిల్ 11(డిడి 9వార్త )**
**బ్యూరో**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వేలేరు మండల కేంద్రంలో మొక్కజొన్న మరియు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. పిఏసీఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు నష్ట పోకూడదన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మొక్కజొన్న రైతులు ప్రస్తుతం ఎకరానికి సుమారు రూ.20 వేల వరకు నష్టపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 ఉన్నప్పటికీ, వ్యాపారులు క్వింటాకు రూ.1600-1700 మధ్యే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తోందని, ఈ ప్రక్రియలో ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల భారం వచ్చినా రైతులకు అండగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో మొట్టమొదటి ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేలేరు మండలంలో ప్రారంభించడం ప్రత్యేకమని పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారికి ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, జూలై 2026 నాటికి మల్లన్న గండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి వేలేరు మండల రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





# పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు షాక్_ _ _

- **కాంగ్రెస్‌లో భారీ చేరికలు**

**పాలకుర్తి ఏప్రిల్ 11(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ తోట సోమనర్సయ్య వార్డ్ సభ్యులు ఈదనూరి కళ్యాణి గిద్ద రజిత చివన బోయిన పద్మ, కునుసోత్ జ్యోతి తదితరులతో పాటు సుమారు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమం పాలకుర్తి మండల కేంద్రంలో జరిగింది ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని గ్రామీణ స్థాయిలో అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల పాలకుర్తి ప్రాంతంలో పార్టీ మరింత బలపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో తమకు సరైన ప్రాధాన్యం లభించకపోవడం ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కారణంగా పార్టీని వీడినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నాయకత్వంపై విశ్వాసంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కొత్తగా చేరిన వారందరికీ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని నాయకులకు హామీ ఇచ్చారు



# కార్మికుడిని పరామర్శించిన ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి..

**మణుగూరు.ఏప్రిల్ 11**
**(డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా స్టోర్ నందు విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్ కుంజ మురళిని శనివారం నాడు మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు పరామర్శించారు. మార్చి 16 న విధి నిర్వహణలో మురళీ కుడికాలుకు గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యులు హైదరాబాద్ తరలించారు. మార్చి 20 న కామినేని కింగ్ కోటి ఆసుపత్రిలో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ప్రస్తుతం మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న కార్మికుడిని పరామర్శించి ఆయనకు దైర్యం అందించారు. ఆరోగ్య స్థితి గతులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# పాయం నాయకత్వానికి జై కొట్టిన కోల్ ట్రాన్స్ పోర్ట్ గుమాస్తాలు..

- **20 కుటుంబాలు కాంగ్రెస్ గూటికి..**
- **ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కుటుంబ సభ్యుడిలా కాపాడుకుంటా..**
- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.ఏప్రిల్ 11**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేపడుతున్న అభివృద్ధి సంకల్పానికి ఆకర్షితులై భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం మణుగూరు క్యాంప్ కార్యాలయంలో మణుగూరు కాలరీస్ కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘంకు చెందిన 20 మంది సభ్యులు తమ కుటుంబాలతో సహా బీఆర్ఎస్ (BRS) పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వీరిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కేవలం 20 మంది సభ్యులే కాకుండా, వారి వెనుక ఉన్న 20 కుటుంబాలు కూడా కాంగ్రెస్ సిద్ధాంతాలకు మద్దతు తెలపడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

నాయకత్వానికి దక్కిన గౌరవం
-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "ఇది కేవలం 20 మంది వ్యక్తుల చేరిక కాదు, 20 కుటుంబాల నమ్మకం. ప్రజల కష్టాలను స్వయంగా చూసి, వారికి అండగా నిలబడే ప్రభుత్వానికి దక్కిన గుర్తింపు ఇది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను నా కుటుంబ సభ్యుడిలా కాపాడుకుంటాను. మీ కష్టసుఖాల్లో నేను ఎల్లవేళలా ముందుంటానని మాట ఇస్తున్నాను."అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన గుమస్తాల సంఘం నాయకులు మాట్లాడుతూ, "పాయం వెంకటేశ్వర్లు గారు సామాన్య కార్యకర్తకు కూడా అందుబాటులో ఉండటం, ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరించడం మమ్మల్ని కదిలించింది. అందుకే ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, S గణేష్ రెడ్డి,14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి,12 టైర్ యూనియన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మరియు ముఖ్య నాయకులు జీవి, టి శ్రీనివాస్, భాగం రవి, జగన్, కుర్రం రవి, అబ్దుల్లా, త్రిమూర్తులు, అప్పారావు, సుబ్రమణ్యం, కోర్లకుంట అప్పారావు,పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం: డా. అనురాధ జాదవ్

**జనగామ ఏప్రిల్ 11(డిడి 9వార్త )**
**బ్యూరో**

జనగామలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. అనురాధ జాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ క్యాంపుల్లో సుమారు 280 మందికి బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా పొందవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బూడిద గోపి మచ్చ ప్రవీణ్ బూడిద రవీందర్ దాసరి సరిత వైద్య సిబ్బంది,అనిత రాజకుమారి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రామగుండం తహసీల్దార్ ని వెంటనే నియమించాలి

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 12:**

ఈ రోజు రామగుండం మండలం తహసీల్దార్ లేకపోవడం వల్ల ప్రజలు విద్యార్థులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారారని తెలంగాణ రక్షణ సమితి రాష్ట పార్టీ రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు శనిగరపు శివ కృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తూ అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..రామగుండం మండల రెవెన్యూ ఆఫీసు లో తహసీల్దార్ మరియు డిప్యూటీ తహసీల్దార్ మరియు ఆర్ ఐ లేక ఇబ్బంది పడుతున్న రామగుండం మండలం ప్రజలు ఒక పక్క స్కూలు అడ్మిషన్ ఎస్ సి, కార్పొరేషన్ లోన్స్ కు కులం సర్టిఫికేట్ అప్లై చేసుకొని ఎమ్ ఆర్ ఒ ఆఫీస్ కి వెళ్తే ఏం ఆర్ ఓ, లేక ట్రాన్స్ఫర్ అయినారు అని సిబ్బంది చెపుతున్నారు.ఎపుడు లోన్స్ ప్రభుత్వం విడుదల చేసిన కొన్ని రోజులకు ముందు ఎమ్ ఆర్ ఒ,ని ట్రాన్స్ఫర్ చేయడం చాలా విదురం గా ఉంది. ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలని తక్షణమే రామగుండం మండల ఆఫీసులో ఎమ్ ఆర్ ఒ, ని నియమించాలి అని మేము డిమాండ్ చేస్తున్నాము.

# ప్రమాణస్వీకారం చేసిన పల్లె జయపాల్ రెడ్డి

**డీ డీ 9 వార్త, ములుగు :**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు శనివారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా పల్లె జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది . ఇందుకుసహకరించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి అదే విధంగా మన మలుగు జిల్లా మంత్రి సీతక్కకి మరియు మన పార్లమెంట్ సభ్యులు అయిన పోరిక బలరాం నాయక్ కి పేరు పేరునా మా యొక్క ధన్యవాదాలు తెలిపారు.



## టీపీసీసీ అధ్యక్షుడు,మహేష్ కుమార్ గౌడ్ పర్యటన విజయవంతం

- జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు: కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



గోవిందరావుపేట, ఏప్రిల్ 11 ( డి డి 9 వార్త)

టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ములుగు జిల్లా పర్యటన శనివారం ఘనవి జయంగా ముగిసిన సందర్భం గా జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్క రికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు మరియు మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా మంత్రి సీతక్క అభిమానులు, పైడాకుల అశోక్ అభిమానులు కూడా ఉత్సాహం గా పాల్గొని పర్యటన విజయాని కి తోడ్పడ్డారని తెలిపారు.

పార్టీ పట్ల నిబద్ధతతో, ఐక్య తతో పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి యజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసా గించాలని కోరారు.



## ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందే

- 13న భద్రాచలంలో భారీ బహిరంగ సభ
- గోడపత్రాలను ఆవిష్కరించిన జేఏసీ నేతలు అమర్నేని రామారావు, వెంకట పుల్లయ్య

భద్రాచలం, ఏప్రిల్ 11 (డిడి9 వార్త)

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో, ముఖ్యంగా భద్రా చలంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపునిచ్చింది. శనివారం భద్రాచలం హరిత టూరిజం హోటల్‌లో ఈ మహా సభకు సంబంధించిన గోడప త్రాలను జేఏసీ చైర్మన్ అమర్నేని రామారావు, కన్వీనర్ వెంకట పుల్లయ్య ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. భద్రాచలం మను గడకు, అభివృద్ధికి ఈ ఐదు పంచాయతీల విలీనం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

సోమవారం ఏప్రిల్ 13న జరిగే ఈ బహిరంగ సభకు మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు, గిరిజన ఆదివాసీ సంఘ నాయకులు, రాజకీయ ప్రముఖులు తరలి రావాలని కోరారు. ప్రధానంగా విలీన గ్రామాలైన ఐదు పంచా యతీల సర్పంచులు, అక్కడి ప్రజలు, ఉద్యోగులు ఈ సభను తమ సొంత కార్యక్రమంగా భావించి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

భద్రాచలం పట్టణ విస్తరణకు భూమి లేక ఇబ్బందులు పడు తున్నామని, భౌగోళికంగా, పరి పాలనాపరంగా ఈ గ్రామాలు భద్రాచలంతోనే ముడిపడి ఉన్నాయని వారు గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ అధ్యక్షులు డెక్క నరసింహారావు, కార్యదర్శి బాలకృష్ణ, గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు కామేశ్వ రరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసో సియేషన్ నేత చల్లగుల్ల నాగేశ్వర రావు, ఎల్ఐసీ శ్రీనివాస్ మూర్తి, గాంధీ, డాక్టర్ కాంతారావు పాల్గొన్నారు. అలాగే విలీన పంచాయతీల ప్రతినిధులు నక్క వెంకన్న, సత్యం, వార్డు మెంబర్లు అశోక్, శాంతారావు, జగన్మోహ న్‌రావు, దత్తాత్రేయ, రఘు తదిత రులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి: ఎంపీ కావ్య

జనగామ ఏప్రిల్ 11(డిడి 9వార్త ) బ్యూరో





మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా హనుమకొండలో ఘనంగా నివాళులు అర్పించారు. ములుగు క్రాస్ రోడ్‌లోని పూలే విగ్రహానికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళల అభివృద్ధి, విద్యా విస్తరణలో ఆయన చేసిన సేవలు చిరస్మ రణీయమని పేర్కొన్నారు. సమాన త్వం, సామాజిక న్యాయం కోసం పూలే చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన దేశానికి ఆదర్శంగా నిలి చిందని, ఇదే విధానాన్ని దేశవ్యా ప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో జ్యోతిరావు పూలే 199 వ జయంతి కార్యక్రమం

బోనకల్,ఏప్రిల్ 11,(డిడి9 వార్త):



స్థానిక షైన్ హై స్కూల్ లో శనివారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించా రు..ఈ కార్యక్రమం సందర్భంగా జ్యోతిరావు పూలే,సావిత్రి భాయ్ పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషి గురించి,నేటి సమాజానికి స్త్రీ విద్య ప్రాముఖ్యత గురించి ముఖ్య అతిధు లుగా హాజరైన పల్లా కొండలరావు, పెద్దబీరవల్లి గ్రామ సర్పంచ్ చింతల చెరువు కోటేశ్వరరావు,దొండపాటి నాగేశ్వరావు,గుగులోత్ నరేష్ విద్యార్థులకు వివరించారు.పల్లా కొండల రావు సెమినార్ చెప్పున్న సమయంలో ఆయన అడిగిన ప్రశ్న లకు పిల్లలు చెప్పిన సమాధానాలు అందరిని ఆకట్టుకున్నాయి,విద్యా ర్థుల నైపుణ్యాన్ని కొండలరావు మె చ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా,డైరెక్టర్ లాల్ మహ మ్మద్,ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత,అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బం ది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల నియామకంలో నూతన టెండర్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్నే కొనసాగించాలి..

- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి.



మణుగూరు.ఏప్రిల్ 11 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు.

సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నూతన టెండర్ విధానాన్ని రద్దుచేసి, పాత టెండర్ విధానాన్నే కొనసాగించాల ని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజ మాన్యాన్ని కోరారు. శనివారం ఈ విషయం గురించి ఎస్ ఓ టు జి ఎం కు (TUCIఅనుబంధ) ప్రగ తిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ..సింగరేణి వ్యాప్తంగా సుమారు 1200 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తూ, సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీరంతా సింగరేణి భూ నిర్వాసితు లు, ఓసి ప్రభావిత గ్రామాలలోని నిరుద్యోగ యువకులు, పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మి కుల వారసులే అన్నారు. సింగరేణి లో అవుట్సోర్సింగ్ ప్రారంభమైన దగ్గర నుండి నేటి వరకు యాజమా న్యం చే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గా నియమించబడి చాలీ,చాలని జీతాలతో, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అందనప్పటికీ సంస్థ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు అన్నారు. ఇలాంటి పరిస్థితులలో సింగరేణి యాజమాన్యం ప్రవేశ పెట్టిన ప్రవేట్ సెక్యూరిటీ గార్డుల నూతన టెండర్ విధానం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు నష్టకరంగా ఉంది కావున నూతన టెండర్ విధా నాన్ని రద్దుచేసి, పాత టెండర్ విధా నాన్నే కొనసాగించేలా సవరణ చేసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సింగరేణి యా జమాన్యాన్ని డిమాండ్ చేశారు. నూతన టెండర్ విధానం రద్దు కోసం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులం తా ఐక్యంగా పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో పి. సంజీవ రెడ్డి, సతీష్, సుధాకర్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే శంకరన్న.. శంకరన్న అంటే అభివృద్ధి

- అభివృద్ధికి కేరాఫ్ గా మారిన శంకరన్న
- నియోజకవర్గంలో 3,000/- వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి
- నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబల్ రోడ్లు మంజూరు
- ప్రతి గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు
- సమస్య ఉందని చెప్తే వెంటనే పరిష్కారం
- గూడూరు సర్పంచ్ ఉప్పల

దయానంద్ గుప్తా

కొత్తూర్ ఏప్రిల్ 11 ( డిడి 9 వార్త ప్రతినిధి )



అభివృద్ధి అంటే శంకరన్న.. శంకరన్న అంటే అభివృద్ధి అని షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు అంటున్నారని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో సమస్య ఉందని తెలిస్తే వెంటనే స్పందించి పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టని వ్యక్తి మన అందరికీ ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని అన్నారు. ని యోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రేషన్ కార్డ్స్,ఇం దిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు,గృ హజ్యోతి,గ్యాస్,సిసి రోడ్లు ,పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ,అం డర్ డ్రైనేజ్ పనులతో దూ సుకుపోతున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తే 3,000 ఇండ్లు పూర్తి చేసిన ఘనత శంకరన్నకే దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు.నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు డబల్ రోడ్లు,కనెక్టింగ్ రోడ్లు మంజూరు చేశారని చెప్పారు.డబల్ రోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధి లో దూసుకుపోతుందని చెప్పారు.

## ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి ఎన్నిక

# ఏటూరు నాగారంలో కీలక సమావేశం



**మంగపేట ఏప్రిల్ 11డీడీ 9 వార్త**

ములుగు జిల్లా ఏటూరు నాగారం కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం జిల్లాస్థాయి ఆదివాసి సంఘాల ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఈసం యాదయ్య అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చందా లింగయ్య దొర మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల భద్రాచలం నుండి ఏటూరు నాగారం వరకు విస్తారమైన ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి గ్రామాలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వాలతో చర్చించి ఆదివాసుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు.

అలాగే దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో ఆదివాసులు తమకు ప్రత్యేక కాలం మరియు మత గుర్తింపు కోసం ఉద్యమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి తెగలకు ప్రత్యేక మత గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసుల ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి హిందూ సంప్రదాయాలకు భిన్నమని పేర్కొన్నారు.

కోయ భాష అంతరించిపోతున్న భాషగా మారుతోందని, దానిని భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. భాష పరిరక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక తెలంగాణలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సమయంలో ఆదివాసి ప్రాంతాల్లో కనీసం 80 వేల నుండి 1 లక్ష ఓటర్ల ప్రాతిపదికన నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశం అనంతరం భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కమిటీని ఎన్నిక చేశారు. ఈసం యాదయ్యను జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకోగా, చందా మహేష్, కాపుల సమ్మయ్య, ఈసం రాజు, తోలెం సుధాకర్, గాలి సమ్మయ్య, ఇండ్ల సమ్మయ్య, నల్లబోయిన లక్ష్మణ్ రావు, పాయం కోటేశ్వర రావు, ఆక తిరుమల రావు, తోలెం సౌమ్య, ఇర్ప అరుణ, సువర్ణపాక వెంకటరత్నం, పూనెం సందీప్, కొమరం లక్ష్మీకాంతలను కోకన్వీనర్లుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ, గోండ్వాన సంక్షేమ పరిషత్, ఆదివాసి ఉద్యోగుల సంఘం తదితర సంస్థల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఆదివాసి ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ద్వారా ఆదివాసుల భూమి, భాష, సంస్కృతి పరిరక్షణపై చైతన్యం కల్పించడంతో పాటు, వారి హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**డీ డీ 9 వార్త, ములుగు :**

హిందువులంతా ఐక్యమత్యంగా ఉండాలని పింగిలి నాగరాజు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం జరిగిన హిందూ సమ్మేళనం సన్నాహక సమావేశంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యత కోసం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, హిందువుని పుట్టినందుకు గర్వించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారు పోతుల యాదగిరి, వైద్యుల తిరుపతి రెడ్డి, కొండ గిరి వర్ధన్, కారు పోతుల దేవేందర్, గోస్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ గంజాయి తరలిస్తూ పట్టుబడిన వ్యక్తి

- 2.4 కిలోల గంజాయి స్వాధీనం...
- నిందితుడిపై కేసు నమోదు
- పరారీలో ఉన్నవారి కోసం గాలింపు చర్యలు
- ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్,ఏప్రిల్ 08,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు శనివారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు.మధిర సీఐ డి మధు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న,తమ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా కనిపించి, పరారవుతున్న సమయంలో ఓ వ్యక్తి వద్దను పట్టుకొని విచారించగా అతని వద్ద 2.44కేజీల గంజాయి పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు, ఎస్సై వెంకన్న కథనం ప్రకారం.. విజయవాడలోని చిట్టినగర్ ప్రాంతానికి చెందిన పోసాని రవిరాజు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తుండగా,బోనకల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తమ బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో నిందితుడి వద్ద నుంచి 2.440 కిలోల గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని, చరవాణి ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నిందితుడు రవిరాజు విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రవితో పాటు కృష్ణ,రవీంద్ర,తమ్మిశెట్టి కిరణ్ అనే వ్యక్తుల సహకారంతో గంజాయిని సేకరించినట్లు,దాన్ని విక్రయించేందుకు తరలిస్తున్నట్లు నిందితుడు రవిరాజు అంగీకరించాడు. కాగా, ఈ కేసులో ప్రమేయం ఉన్న మిగిలిన నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టమని నిందితుడు రవిరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పొదిల వెంకన్న ధ్రువీకరించారు. నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలను,మాదక ద్రవ్యాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకన్న హెచ్చరించారు





## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే..

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూరులో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కొత్తూర్ ఏప్రిల్ 11 ( డిడి 9 వార్తా ప్రతినిధి )**

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ ఆధ్వర్యంలో పూలే చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే సాధారణ బీసీ కుటుంబంలో జన్మించి బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్,చిల్కమర్రి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవిందు నాయక్,తీగాపూర్ ఆంజనేయులు,నాయకులు తోట మహేందర్,జనిగ శివ,నరసింహ గౌడ్, కొండారెడ్డి సుమన్,హసేన్, పాల్గొన్నారు.

## భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారున్ని అభినందించిన క్రీడామంత్రి వాకిటి శ్రీహరి



**భద్రాచలం , ఏప్రిల్ 11( డిడి 9 వార్త)**

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డివి శంకర్రావుని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో గుండెకి బైపాస్ సర్జరీని సైతం లెక్కచేయకుండా జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించినటువంటి డివి శంకర్రావుని అభినందించడమే కాకుండా త్వరలో అంతర్జాతీయ పోటీలలో కూడా రాణించి పేరు తేవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి పాల్గొన్నారు

## మహేష్ కుమార్ గౌడ్ పర్యటన విజయవంతం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ



**గోవిందరావుపేట, ఏప్రిల్ 11 ( డి డి 9 వార్త )**

టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పర్యటన విజయవంతం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలో నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులతో పాటు మంత్రి సీతక్క అభిమానులు, పైడాకుల అశోక్ అభిమానులు పాల్గొని విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఐఏఎస్ పై 'ఆదివాసి' ప్రేమ

- **రాహుల్ కు ఆదివాసి వికాస రత్న బిరుదు..**
- **మంత్రి సీతక్క చేతుల మీదుగా పురస్కారం అందజేత**
- **మన్యానికి చేసిన సేవలకు గుర్తింపు**
- **గిరిజన సంస్కృతి, విద్యాభివృద్ధికి పీఓ చేసిన కృషికి గుర్తింపు**

**భద్రాచలం ఏప్రిల్ 11 డిడి9 వార్త**

కొండకోనల్లో నివసించే గిరి బిడ్డలకు అయన అండదండగా ఉన్నారు. అక్షర జ్యోతులు వెలిగించారు. వారి సంస్కృతికి వారధిగా నిలిచారు. ఆచార, సంప్రదాయాలను గౌరవించారు. 'ధ్రువతార'గా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు వీరి సేవలను గుర్తించారు. 'ఆదివాసీ వికాసరత్న' అంటూ అభినందించారు. ఓ ఐఏఎస్ ను ప్రేమగా గౌరవించుకున్నారు. ఆయనే భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....

**ఆదివాసి వికాసరత్న బిరుదు ప్రధానం :**

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు ఆదివాసి జేఏసీ తరపున ఆదివాసీ వికాసరత్న బిరుదును ప్రధానం చేశారు. భద్రాచలంలో శుక్రవారం ఆదివాసి జేఏసీ నిర్వహించిన గిరిజన ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం జరగగా, మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్ ఈ బిరుదును స్వీకరించారు.అడవి బిడ్డల ఆత్మ బంధువుగా, కొండ కోనల్లో నివసించే ఆదివాసీల కష్టాలను తన కష్టాలుగా భావించి క్షేత్రస్థాయిలో పిఓ రాహుల్ చేసిన కృషి అనన్యం అని ఆదివాసి జేఏసీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. గిరి ప్రాంతంలో అక్షర జ్యోతులు వెలిగించడంలో, ఆధునిక వైద్య సౌకర్యాలు చేరవేయడంలో, వ్యవసాయ ప్రగతికి పీఓ చూపిన చొరవ అభినందనీయం అని పిఓను మంత్రితోపాటు పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు మరియు విశిష్ట అస్తిత్వాన్ని కాపాడటంలో పీఓ ఒక రక్షణ కవచంలా నిలిచారని ప్రశంసల జల్లు కురిపించారు.

మానవీయ కోణంలో పీఓ తీసుకున్న నిర్ణయాలు గిరిజన యువత భవిష్యత్ కు బంగారు బాటలు వేశాయని అభిప్రాయపడ్డారు

**మన్యంలో పిఓ సేవలకు గుర్తింపు :**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి.రాహుల్ గిరి బిడ్డల మన్ననలను పొందారు. ఆయన పరిపాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి బాటలో పడుతున్నాయి. విద్య, వైద్య, వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే... గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల రక్షణకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు రాష్ట్ర గవర్నర్ కూడా ప్రత్యేకంగా కొనియాడటం జరిగింది. దీంతోపాటు ఇటీవల భద్రాచలంలో గిరిజన మార్ట్ ఏర్పాటు చేసి అటవీ ఫలాలు ప్రజలకు అందేలా చేశారు. ప్రధానంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించారు. ఇదిలా ఉంటే గిరిజన ఇలవేల్పులకు సంబంధించి ప్రత్యేక పుస్తకం తీసుకొచ్చారు. తరతరాల చరిత్రకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. భావి తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఈ పుస్తకం ఉంది. విద్యా వ్యాప్తికి ఎంత చేయాలో అంత చేశారు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరి బిడ్డలకు ఇంగ్లీషు సులభతరం చేశారు.








# చరిత్రకు మర్మం! ఈ అద్భుత రాతిగుహలు...

- **సూరగొండయ్య గుట్టలోఅంతుబట్టని నిర్మాణం**
- **1985లో కనుగొన్నారు... 1998లో వెలుగులోకి!**
- **ఆదిమానవుల ఆనవాళ్లా?లేక వేరే నాగరికతా?**
- **గుహల్లో కనిపించినమానవ అస్థిపంజరం!**
- **పరిశోధనకు ఢిల్లీకి పంపిన నమూనాలు**
- **శాస్త్రవేత్తలకూ సవాల్‌గా మారిన గుహలు**
- **దేశ విదేశాల నుంచి పరిశోధకుల సందర్శన**
- **రోడ్లు లేక పర్యాటకులకు ఇబ్బందులు**
- **అటవీశాఖ వాహనాలే ఏకైక మార్గం**
- **మంత్రుల హామీలు... అమలులో ఎప్పుడు?**
- **ములుగు అడవుల్లో దాగిన చరిత్ర**

**ఏటూర్ నాగారం క్రైమ్ ఏప్రిల్ 11,(డిడి9 వార్త)**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెరవాయి సమీపంలోని సూరగొండయ్య గుట్టలో ఉన్న రాతిగుహలు చరిత్రకే ఒక పెద్ద ప్రశ్నగా మారాయి. ఈ గుహల నిర్మాణం, వాటి ఆకృతి, ఉపయోగం ఇవి ఇప్పటికీ పరిశోధకులకు అంతుబట్టని రహస్యాలుగానే ఉన్నాయి.

**గుట్టలో దాగిన అద్భుతం**

దట్టమైన అడవుల్లో, చెట్ల పొదల్లో నలుపు రాతితో నిర్మితమైన ఈ గుహలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఒక్కొక్క రాయి భారీగా, బలంగా, అద్భుతమైన ఆకృతులతో ఉండటం విశేషం. ఇవి సహజసిద్ధమా? లేక మానవ నిర్మితమా? అన్నది ఇంకా స్పష్టత రాలేదు.

**1985లో కనుగొనడం – 1998లో వెలుగులోకి**

దామెరవాయి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు 1985లో కట్టెల కోసం అడవికి వెళ్లినప్పుడు ఈ గుహలను గుర్తించారు. అయితే ఈ అద్భుతం 1998లోనే అధికారికంగా వెలుగులోకి వచ్చింది.

**ఆదిమానవుల ఆనవాళ్లా?**

ములుగు జిల్లా కలెక్టర్‌గా ఉన్న ఆకునూరి మురళి గారు ఈ ప్రాంతాన్ని పరిశీలించినప్పుడు కొన్ని గుహల్లో మానవ అస్థిపంజరాలు కనిపించాయి. దీంతో ఇవి ఆదిమానవుల నివాసాలై ఉండొచ్చని భావించి నమూనాలను ఢిల్లీ ల్యాబ్‌కు పరిశోధన కోసం పంపించారు.

యితే ఇప్పటికీ ఈ గుహలు నిజంగా ఆదిమానవులవేనా? లేక వేరే నాగరికతకు చెందినవా? అన్నది స్పష్టంగా తెలియలేదు.

**పర్యాటకంగా అభివృద్ధి – మాటల్లోనే?**

సూరగొండయ్య గుట్టకు అటవీ శాఖ వాహన సదుపాయం కల్పించినప్పటికీ, గుట్టకు వెళ్లే సరైన రహదారి లేదు. మట్టి రోడ్లతోనే ప్రయాణం కొనసాగుతోంది. దేశ విదేశాల నుంచి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు వచ్చి ఈ గుహలను చూసి ఆశ్చర్యపోతున్నారు.

అయినా కూడా పర్యాటక అభివృద్ధి మాత్రం నెమ్మదిగా సాగుతోంది.

పర్యాటక మంత్రులు కిషన్ రెడ్డి, కొండా సురేఖ గారు నిధులు ఇస్తామని హామీ ఇచ్చినా, అవి ఇంకా అమలులోకి రాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రాముఖ్యత పొందాల్సిన చారిత్రక ప్రదేశం

లక్నవరం, మేడారం, రామప్ప వంటి ప్రసిద్ధ పర్యాటక కేంద్రాల సరసన సూరగొండయ్య గుట్ట కూడా నిలవాల్సిన స్థాయి కలిగిన ప్రదేశం. కానీ నిర్లక్ష్యం కారణంగా ఇది ఇంకా పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా మారలేదు.సూరగొండయ్య గుట్టలోని ఈ రాతిగుహలు కేవలం రాళ్లు కాదు...

**ఇవి ఒక మర్మమైన చరిత్రకు సాక్ష్యాలు.**

పరిశోధనతో పాటు సరైన అభివృద్ధి జరిగితే, ములుగు జిల్లాకు ఇది ఒక పెద్ద పర్యాటక ఆకర్షణగా మారే అవకాశం ఉంది.





# ఫూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

**జనగాం ఏప్రిల్ 11(డిడి 9) వార్త**

*మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ *జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని *జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో *మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫూలే చిత్రపటానికి *కలెక్టర్ *జ్యోతి వెలిగించి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో *జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. అనంతరం డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కూడా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహా రావు, ఏబీసీడీఓ రవీందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్దయ్య గౌడ్, పండుగ హరీశ్, చిర్రా వీరస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, యాదవ సంఘం జనరల్ సెక్రటరీ మేకల సమ్మయ్య, గంటె ఉపేందర్ యాదవ్, సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ బిర్రు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కృష్ణ మూర్తి, కురుమ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్, రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వరాచారి, నరసింహ చారి, టీకేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద, బీసీ జేఏసీ కో కన్వీనర్ మంగళంపల్లి రాజు, కేజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట మల్లయ్య గౌడ్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ వసతి గృహాల అధికారులు, బీసీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



